క్లుప్తంగా

పెద్ద బాలశిక్ష పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

టెక్కలి: మండలంలోని తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద బాలశిక్ష పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బిగ్ హెల్ప్ చైర్మన్ ఎన్.కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆర్.రమేష్‌కుమార్, హెచ్ఎం ధర్మారావు, ఉపాధ్యాయులు మోహన్‌రావు, శ్రీనివాసరావు, నీలమ్మ పాల్గొన్నారు.

విస్తృతంగా దుప్పల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రబాబు

మందస: మండలంలోని హరిపురంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దుప్పల రవీంద్రబాబు గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కళాశాలలు, పాఠశాలల్లోని ఓటర్లను కలిసి తనను గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

'విజయవంతం చేయండి'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: నెల్లూరులో ఈనెల 5, 6వ తేదీల్లో జరగనున్న ఆంధ్రప్రదేశ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్రస్థాయి మహాసభలను విజయవంతం చేయాలని ఎంఈవో కురమాన అప్పారావు కోరారు. ఈ మేరకు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయులతో కలసి పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీలు సోమేశ్వరరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.శంకరం, ఎం.తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

మందసలో రెండు పోలింగ్ కేంద్రాలు

మందస: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ బడే పాపారావు గురువారం తెలియజేశారు. పాఠశాలలోని 11వ పోలింగ్ బూత్‌లో 713 మంది ఓటర్లు, 12వ బూత్‌లో 710 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఓటర్లకు స్లిప్‌లను అందిస్తున్నామన్నారు. ఓటర్లు సంబంధిత బూత్ లెవెల్ అధికారుల నుంచి ఈనెల 7వ తేదీలోగా స్లిప్‌లు తీసుకోవాలని కోరారు. ఇతర సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఈవో సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న ఎంపీడీవో పణీంద్రకుమార్

కోటబొమ్మాళి: స్థానిక పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రఘుపాత్రుని యోగేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివని ఎంపీడీవో కె.పణీంద్రకుమార్ అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాల్ల సంజీవరావు, కొత్తమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మాధవి, వీఆర్వో అఖిల్ పాల్గొన్నారు.

పరామర్శ

కాశీబుగ్గ: వజ్రపుకొత్తూరు మండలం బెండి గ్రామంలో పిచ్చి కుక్కల దాడిలో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న వీరిని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, హనుమంతు రామ్మోహన్ దొర గురువారం పరామర్శించారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

సోంపేట: విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి సారించాలని విశ్రాంత వైద్యుడు ఈ.లక్ష్మీనారాయణ, బాలికోన్నత పాఠశాల హెచ్ఎం తేజావతిరావు సూచించారు. స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో విద్య, ఆరోగ్యం, క్రమశిక్షణ తదితర అంశాలను తెలియజేస్తూ కళాకారులు బుర్రకథ నిర్వహించారు.

పగమంచు

- మంచుతో జీడి, మామిడి రైతుల ఆందోళన
- పూతదశలో తీవ్ర ప్రభావం
- దిగుబడులు తగ్గుతాయని ఆవేదన

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం

మండలం	జీడీ	మామిడి
కవిటి	930	125
కంచిలి	1075	78
ఇచ్ఛాపురం	1021	50
సోంపేట	1586	108
మొత్తం	4612	361



చంద్రపుట్టుగ గ్రామం వద్ద పూత దశలో మామిడి చెట్లు



చిన్న కొజ్జిరియా గ్రామం వద్ద పూత దశలో జీడి చెట్లు

కంచిలి: గత కొన్ని రోజులుగా విపరీతంగా కురుస్తున్న పొగమంచు జీడి, మామిడి రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా ఉద్దాన ప్రాంతంలో ఈ ఏడాది పొగమంచు ప్రభావం తీవ్రంగా ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ మెట్టు ప్రాంతంలో ప్రధాన ఆధారమైన కొబ్బరి పంట తర్వాత, అంతర పంటలుగా జీడి, మామిడి పంటలు అధికంగా సాగులో ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఈ పంటలు ఉద్దానం ప్రాంతంలో ఆశాజనకంగా లేని సంగతి తెలిసిందే. ఇప్పటికే కొబ్బరి పంటకు రకరకాల చీడపీడలు ఆశించి దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. ఇక జీడి, మామిడి సాగుపై మంచు ప్రభావం అధికంగా పడుతుండడంతో ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కంచిలి, కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో జీడి 4,612 ఎకరాల్లో, మామిడి 361 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. కంచిలి మండలంలోని పెద్దకొజ్జిరియా, చిన్నకొజ్జిరియా, జక్కర, బొగాబెణి, జలంత్రకోట, గోకర్ణపురం, శాసనాం, తలతంపర, బొనమాళి, జాడుపూడి, మకరాంపురం, అర్జునాపురం తదితర గ్రామాల్లో మంచు ప్రభావం వలన కొన్నిచోట్ల పూత మాడిపోవడం, రాలిపోవడం వంటి పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ఆందోళన చెందుతున్నాం



జీడి, మామిడి పంటల పూతపై పొగ మంచు దట్టంగా కురుస్తుండడంతో ఆందోళనగా ఉంది. వరుసగా ఈ పంటల దిగుబడులు ఉద్దానంలో ఆశాజనకంగా లేవు. ఈ ఏడాది కూడా పొగమంచు దిగుబడులపై ప్రభావం చూపుతుందేమోనని భయంగా ఉంది. అధికారులు పరిశీలించి రైతులకు సూచనలు ఇవ్వాలి.

– బసవ చిరంజీవి, జాడుపూడి, కంచిలి మండలం

యాజమాన్య పద్ధతులు పాటించాలి



ఈ సీజన్‌లో జీడి, మామిడి పంటల పూతకు మంచు వలన టీ దోమ, ఇతర రసాన్ని పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఉంది. వీటి నివారణకు లమ్డా సైక్లోత్రిన్ మందును 0.6 మిల్లీలీటర్ల చొప్పున ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే టీ దోమ, ఇతర రసాన్ని పీల్చే పురుగులను అరికట్టవచ్చు. మంచు ప్రభావం వలన బ్లైట్ తెగులు లేదా కాండం ఎండు తెగులు కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. దీని నివారణకు కార్బెండిజం ఒక గ్రాము చొప్పున ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అలాగే బ్లిటాక్స్ లేదా సీవోసీ యూ 3 గ్రాములు చొప్పున ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పి.మాధవీలత, ఉద్యానశాఖ అధికారి, కవిటి

ఎమ్మెల్సీలను సీఎంకు కానుకగా ఇద్దాం



ఎమ్మెల్సీ అభ్యర్థుల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వెంకటరెడ్డి, దువ్వాడ, విజయ, సాయిరాజ్ తదితరులు

- ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి
- ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం

టెక్కలి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌లను గెలిపించి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్, ఆ పార్టీ టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలోని బూత్ కమిటీ సభ్యులు, కో–ఆర్డినేటర్లతో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయాలను కానుకగా అందజేసి రుణం తీర్చుకుందామన్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి ఇప్పటికే పక్కాగా ప్రణాళిక రూపొందించామన్నారు. జెడ్పీ చైర్మన్ పిరియా విజయ మాట్లాడుతూ అభ్యర్థుల విజయానికి గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు, టెక్కలి, సంతబొమ్మాళి, సోంపేట జెడ్పీటీసీలు దువ్వాడ వాణి, పాల వసంత్‌రెడ్డి, టి.యశోదమ్మ, నాయకులు నర్తు నరేంద్ర, కవిటి ఎంపీపీ కె.పద్మ, కె.సతీష్, కె.గోవింద్, బి.హరి, ఎన్.శంకర్, సీహెచ్ దేవరాజ్, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, కె.అప్పన్న, ఎం.భాస్కరరెడ్డి, ఎస్.మోహన్, పి.రామకృష్ణ, బి.మోహన్‌రెడ్డి, మీనకేతనరెడ్డి, కె.నారాయణమూర్తి, జయరాం, బలరాం, కె.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సహకారంతోనే ఉత్సవాలు



మాట్లాడుతున్న సీఐ ప్రసాద్, ఎస్ఐ గోవిందరావులు

ఇచ్ఛాపురం: స్థానిక గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలను పోలీసుల సహకారంతోనే వైభవంగా నిర్వహించడం సాధ్యమవుతుందని గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అన్నారు. అమ్మవారి ఆలయంలో పట్టణ పోలీసులతో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఏప్రిల్ 15వ తేదీ నుంచి నెల రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు అవసరమైన సహకారం అందించాలని పోలీసులను కోరారు. సీఐ ఆర్ఈ సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాల దృష్ట్యా 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు ఒక కంట్రోల్ రూమ్‌ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాలు జరిగే నెల రోజులు పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్‌మ్యాప్ సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమాన్ని తెలియజేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని తెలియజేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని చిన్నతుంగాం, లక్కివలస గ్రామ సచివాలయాల పరిధిలో గృహ సారథులు, వలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వసంతరెడ్డి, ఏపీసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ, శ్రీరంగం వీరాస్వామి, గొరుసు నవరయ్య, అంగ జనార్దన, అంగ మల్లేషు తదితరులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం



విశ్రాంత సైనికుడు ఢిల్లేశ్వరరావుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కంచిలి: మండలంలోని పెద్దశ్రీరాంపురం గ్రామానికి చెందిన తాండ్ర ఢిల్లేశ్వరరావు ఇండియన్ ఆర్మీలో 30 ఏళ్లపాటు దేశానికి సేవలందించి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం ఆయన గురువారం స్వగ్రామానికి వచ్చారు. దీంతో అతడికి సోంపేట రైల్వే స్టేషన్‌లో గ్రామస్తులంతా ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్లెడ సుమన్, సిలగాన భాస్కర్, తాండ్ర సురేష్, రుద్రమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం

సోంపేట: నేత్రాల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి వైద్య సహాయకుడు కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని బారువ గ్రామంలో ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్ర రజనీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బూర్జపాడు నుంచి నర్తు ప్రచారం



కవిటి: నెలవంక వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నర్తు రామారావు తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు

ఇచ్ఛాపురం రూరల్: జిల్లాకు ఈశాన్య ప్రాంతమైన బూర్జపాడు మత్స్యకార గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు ఎన్నికల ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తిని కలిసి ఎన్నికల కరపత్రాన్ని అందజేశారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పాడ నారాయణమ్మ, తడక యశోద, కవిటి ఎంపీపీ కడియాల పద్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, ఏఎంసీ చైర్మన్ నూతనపాటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నర్తుకు ఘన స్వాగతం

కవిటి: మండలంలో ప్రచారం నిర్వహించిన నర్తు రామారావుకు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. నెలవంకలో తొలుత వేంకటేశ్వరస్వామి ఆలయంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నెలవంక, కపాసుకుద్ది, శీమూరు తదితర గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కవిటి ఎంపీపీ కడియాల పద్మ, కన్వీనర్ కడియాల ప్రకాష్, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ చల్లా సుగుణ, సోంపేట జెడ్పీటీసీ తడక యశోదమ్మ, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, నర్తు నరేంద్ర యాదవ్, బెందాళం జయప్రకాష్, ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, మంగి గణపతి, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, సల్ల దేవరాజు, కారంగి మోహనరావు, పూడి లక్ష్మణరావు, పులకల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు తెలపండి

ఇచ్ఛాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలిపి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి కోరారు. ఈ మేరకు పట్టణంలో గురువారం ప్రచారాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, సచివాలయాల కన్వీనర్ సాలిన డిల్లీ, పిలక సంతు, పిలక విజయ్, నీలాపు డిల్లీ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నిరుపేదలకు కాశీబుగ్గ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల కిట్లను కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గురువారం అందజేశారు. నూతన అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కోట్ని దుర్గాప్రసాదరావు చేతులమీదుగా సరుకులు పంపిణీ చేశారు. అనంతరం వూన వెంకటరావు అనే వ్యక్తికి రూ.5 వేల సాయాన్ని కుమార్తె పెళ్లి నిమిత్తం సంఘం తరుపున అందించారు. కార్యక్రమంలో కోట్ని విజయ, మల్లా భాస్కరరావు, జామి నాని, కొంచాడ డిల్లీ, వైశ్యరాజు రాజు, తాళాసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో జీవనోపాధి



లబ్ధిదారులకు పెరటి కోళ్లు అందిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు జీవనోపాధి సాధించవచ్చని మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి అన్నారు. మండలంలోని పెద్దమురహరిపురంలో వెలుగు ఏపీఎం జాంబవతి ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ.3,970లకు 11 పెరటి కోళ్లతో పాటు ముప్పై కిలోల దాణా, మెడికల్ కిట్ అందిస్తున్నామన్నారు. మండలంలో ఇప్పటివరకు 96 యూనిట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సీసీ ఉష, సీఎఫ్ నిర్మల తదితరుల పాల్గొన్నారు.

ఉపాధి పనులతో వలసల నివారణ

కంచిలి: ఉపాధి పనులతో వలసల నివారణ సాధ్యమని పలువురు పేర్కొన్నారు. మండలంలోని కేసరపడ గ్రామంలో తాళ్లసాగరం చెరువు పూడికతీత పనులను ఉపాధి హామీ పథకంలో భాగంగా గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కప్పల యుగంధర్, మెండ మురళీనాయుడు తదితరుల పాల్గొన్నారు.

పదో తరగతి కీలక మెట్టు

కవిటి: విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలక మెట్టు అని హెచ్ఎం ఎం.ఖగేశ్వరరావు అన్నారు. మండలంలోని బి.గొనపపుట్టుగ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.

'ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించండి'



కాశీబుగ్గ: సూదికొండలో ప్రచారం నిర్వహిస్తున్న బళ్ల గిరిబాబు తదితరులు



కవిటి: మాట్లాడుతున్న జమ్మాన ప్రసన్నకుమార్

మందస: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఎంపీపీ డొక్కరి దానయ్య కోరారు. ఈ మేరకు మండలంలో పలు గ్రామాల్లోని గ్రాడ్యుయేట్ ఓటర్లను గురువారం కలిశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి దివ్య, మండల కో–ఆప్షన్ సభ్యుడు యవ్వారి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు సేనాపతి ఈశ్వరరావు, పైల నారాయణరావు, పులారి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు మండలంలోని ధర్మపురం పంచాయతీలో పట్టభద్రులను స్వయంగా కలసి ఎన్నికల ప్రచార కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జి ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్ పి.రాజశేఖరరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు లోపింటి దీనబందురెడ్డి, రంగాల జానీ, పిట్ట బాలయ్య, ఇసురు తులసిరామ్, పిట్ట మామయ్యరెడ్డి, మరడ వలసయ్య తదితరులు పాల్గొన్నారు.

కవిటి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు, ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ కోరారు. ఈ మేరకు బల్లిపుట్టుగలో పిరియా సాయిరాజ్ అధ్యక్షతన పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజలక్ష్మి, కంచిలి, సోంపేట ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, డాక్టర్ ఎన్.దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, చింతాడ మంజు, జల్లు యుగంధర్, దేవరాజ్ సాహూ, ఎన్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాణిక్యపురం తదితర పంచాయతీల్లో జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, కో–ఆప్షన్ సభ్యుడు పాండవ చంద్రశేఖర్,ఎ జయరావు, పి.నీలాచలం, దుద్ది ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ఉత్తరాంధ్ర అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పలాస–కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు కోరారు. ఈ మేరకు శివాజీనగర్, సూదికొండ, కేటిరోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు శిష్టు గోపి, బడగల బళ్లయ్య, బళ్ల శ్రీను, అంబటి ఆనందరావు, బమ్మిడి సంతోష్, గూన మన్మథరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, చిగురువలస జగదీశ్వరరావులు ప్రచారం నిర్వహించారు. అలాగే పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఉన్నటువంటి కళాశాలలు, విద్యాసంస్థల్లో పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు కేవీ సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు నాయకులు పైల తిరుమలరావు, సనపల సింహాచలం, పప్పల బాలకృష్ణ, పైల కృష్ణప్రసాద్, లంబాల కదండరావు తదితరులు ఉన్నారు.

నందిగాం: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. మండలంలోని పెద్దలవునిపల్లి, కవిటిలగ్రహారం, మర్లపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దిమిలాడ పీఏసీఎస్ అధ్యక్షుడు సర్లాన బైరాగి, నందిగాం మండల ప్రత్యేకాహ్వానితుడు చిన్ని జోగారావు, పూడి ఆశారాణి, సర్పంచ్‌లు అట్టాడ శ్రీనివాస్, దట్టి తనూజ, బొమ్మాళి గున్నయ్య, అంబోడి విష్ణు, దట్టి వెంకట్, దట్టి కేశవరావు, దట్టి అప్పారావు పాల్గొన్నారు.